TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 17 గురువారం 03 - 04 - 2025 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజీలు : 8 వెల : 6/-

# కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై స్పందించిన కేంద్రం

## తెలంగాణ ప్రభుత్వానికి లేఖ

**జనం వెలుగు, హైదరాబాద్, ఏప్రిల్ 2:–** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలోని భూముల వేలం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తున్నాయి. భూములు అమ్మితేగాని ప్రభుత్వం నడవదా అంటూ బీజేపీ ప్రశ్నిస్తోంది. కంచ గచ్చిబౌలి 400 భూముల విషయంలో చర్యలు తీసుకోవాలంటూ బీజేపీ నేతలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు..హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలోని భూముల వేలం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తున్నాయి. భూములు అమ్మితేగాని ప్రభుత్వం నడవదా అంటూ బీజేపీ ప్రశ్నిస్తోంది. కంచ గచ్చిబౌలి 400 భూముల విషయంలో చర్యలు తీసుకోవాలంటూ బీజేపీ నేతలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. దీనిపై పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ స్పందించింది. దీనిపై సమగ్ర నివేదికను కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అటవీ భూమిని స్వాధీనం చేసుకునే విషయానికి సంబంధించి పూర్తి వివరాలతో రిపోర్ట్ ఇవ్వాలని కోరింది. పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా, కంచ గచ్చిబౌలి గ్రామంలో అక్రమంగా చెట్ల నరికివేత, వృక్షసంపద తొలగింపు గురించి మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు అందింది. ఈ భూమిలో కనిపించే వన్యప్రాణులు, సరస్సులకు ఈ ప్రాంతంలో కనిపించే ప్రత్యేకమైన రాతి నిర్మాణాలకు నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ ప్రింట్, సోషల్ మీడియాలో వివిధ వార్తా కథనాలు వచ్చాయి. దీనిపై పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధుల నుండి వ్యక్తిగతంగా వివిధ ఫిర్యాదులను అందుకుంది. ఈ విషయంపై వెంటనే వాస్తవ నివేదికను అందించండి. భారత అటవీ చట్టం, వన్యప్రాణుల రక్షణ చట్టం, వాన్ (సంరక్షణ ఏవం సంవర్ధన్) అధినియం నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్య తీసుకోండి. గౌరవనీయులైన కోర్టులు, ట్రిబ్యునళ్ల ఇతర చట్టాలు లేదా ఆదేశాలను ఉల్లంఘించలేదని నిర్ధారించుకోండి. పైన కోరిన విధంగా ఈ విషయంలో వాస్తవ నివేదిక చర్య తీసుకున్న నివేదికను మంత్రిత్వ శాఖకు సమర్పించాలి. అంటూ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్. సుందర్ తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి విషయంలో చొరవ తీసుకోవాలని తెలంగాణకు సంబంధించిన బీజేపీ ఎంపీలు సమర్పించిన ఫిర్యాదుపై పర్యావరణ మంత్రిత్వ శాఖ స్పందించడం.. వాస్తవ నివేదిక కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాయడంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. తాను, తెలంగాణ బిజెపి ఎంపీలు సమర్పించిన ఫిర్యాదుకు ప్రతిస్పందనగా త్వరిత, నిర్ణయాత్మక చర్య తీసుకున్నందుకు గౌరవనీయ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి భూపేంద్ర యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అటవీ చట్టం, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు TGIICపై నిజ నిర్ధారణ నివేదికను సమర్పించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవనీయ మంత్రి ఆదేశం, జవాబుదారీతనం నిర్ధారించడం, మరింత పర్యావరణ ప్రమాదాలను నివారించడం, పచ్చదనాన్ని రక్షించడంలో ఒక ముఖ్యమైన అడుగు అంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇది అన్ని చర్యలు చట్టపరమైన పరిధిలో ఉండేలా చేస్తుందని తెలిపారు.ఇదిలాఉంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులకు ఏమాత్రం బ్రేక్ పడడంలేదు. ఒకవైపు విద్యార్థుల ఆందోళన మరోవైపు పోలీసుల మోహరింపుతో HCU రణరంగాన్ని తలపిస్తోంది.

# ఈ నెల 9 వరకే ఆయకట్టు రైతాంగానికి సాగునీరు



**శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎస్ఇ శ్రీనివాసరావు గుప్తా**

**జనం వెలుగు, బాల్కొండ:–** ఉత్తర తెలంగాణాలో కల్పతరువై వెలసిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గోదావరి జలాలను ఆయకట్టు రైతాంగానికి ఈ నెల 9 వరకే సాగు నీటిని అందిస్తామని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎస్ఇ శ్రీనివాసరావు గుప్తా తెలిపాడు. కాకతీయ కాలువ (ఎల్ఎండి పైన), సరస్వతి కాలువ, లక్ష్మీ కాలువ, ఎత్తి పోథల పథకాల ఆయకట్టు రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయకట్టు రైతాంగానికి సాగునీటిని విడుదల చేయడం లేదని ఆయన అన్నాడు. తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి కమిటీ నిర్ణయించిన సాగునీటి ప్రణాళిక ప్రకారం కాకతీయ కాలువ, సరస్వతి కాలువ, లక్ష్మీ కాలువ, అలీ సాగర్, గుత్ప ఎత్తి పోథల స్కీమ్స్, సూక్ష్మ నీటిపారుదల లిఫ్ట్ స్కీముల ఆయ కట్టుకు ఈ నెల 9 (బుధవారం) ఉదయం 6 గంటల వరకు మాత్రమే సాగునీరు ఇవ్వబడునని ఆయన తెలిపాడు. ఆ తర్వాత శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ సాగునీరు ఇవ్వడం సాధ్యపడదని ఇదే చివరితడి అని అన్ని కాలువల పరిధిలోని రైతులందరూ గమనించగలరని ఆయన అన్నాడు. ప్రస్తుతం ఆయకట్టుకు విడుదల చేస్తున్న నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని, సాగునీటి వినియోగం తర్వాత ప్రాజెక్ట్ లో మిగిలే నీటిని నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్ జిల్లాల ప్రజల తాగునీటి కోసం వినియోగించుకునే విధంగా సహకరించాలని రైతులను ఆయన కోరాడు. కాకతీయ కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందువల్ల, కాలువ దరిదాపుల్లోకి సామాన్య ప్రజలు ఎవరూ రావద్దని, ప్రమాదానికి గురికావద్దని ఆయన ప్రజలను కోరాడు.

# 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

**కాంగ్రెస్ చేతగానితనాన్ని కేంద్రంపై రుద్ది తప్పించుకోవాలనుకుంటున్నారు**

**42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలే లబ్ది పొందుతారు**

**బీసీలుసహా తెలంగాణ సమాజమంతా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పడం ఖాయం**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**జనం వెలుగు, హైదరాబాద్ ఏప్రిల్ 2:–** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం సొంతంగా డెడికేషన్ కమిషన్ వేసుకుని చట్ట ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేసుకునే అధికారం ఉంది అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆనాడు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటేనే అమలు చేస్తామని చెప్పలేదు కదా? ఆ హామీ ఇచ్చేటప్పుడు మోదీ ప్రభుత్వాన్ని సంప్రదించలేదు కదా? మరి ఇప్పుడెందుకు మోదీ ప్రభుత్వంపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని షో చేయడం కాదు. ఆ రాజ్యాంగంలో ఏముందో అర్థం చేసుకొని అమలు చేయాలనే ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ నేతలకు లేదు.నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీ ఉంది. బీఆర్ఎస్ సపోర్ట్ కూడా ఉంది. అట్లాంటప్పుడు రాష్ట్రంలో అమలు చేసుకునే అధికారం ఉంది కదా? బీజేపీపై నెపం ఎందుకు నెడుతున్నారు? ఇది ముమ్మాటికీ పలాయనవాదమేనాన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ ముమ్మాటికీ వ్యతిరేకం. తెలంగాణలో 56 శాతానికిపైగా ఉన్న బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే 46 శాతానికి తగ్గించింది. దీంతోపాటు 80 శాతానికిపైగా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల పొట్ట కొడుతున్నారు. ఇప్పటికే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ రూపొందించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లులో 10 శాతం మంది ముస్లింలే ఉన్నారు. అంటే ఈ బిల్లువల్ల ముస్లింలు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల లబ్ది పొందితే, బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే. ఈ లెక్కన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినట్లా? అన్యాయం చేసినట్లా? మనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే ముస్లింల కోసమే బీసీ రిజర్వేషన్లు తెచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి బీసీలకు ఇంతటి ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాల నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు? పైగా కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీకిపోయి ధర్నాల పేరుతో డ్రామాలాడటం ఎంతవరకు కరెక్ట్? కాంగ్రెస్ తీరును, బీసీ సంఘాల తీరును బలహీనవర్గాల ప్రజలతోపాటు తెలంగాణ సమాజమంతా గమనిస్తోంది. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని ఇకనైనా బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధితో క్రుషి చేయాలని కోరుతున్నానన్నారు.

# ఇంటర్ రాజనీతి శాస్త్ర మూల్యాంకనం ముగింపు అధ్యాపకులకు అభినందనలు





**జనంవెలుగు, నిజామాబాద్:–** ఉమ్మడి జిల్లాల లెక్చర్లచే గత 11 రోజులుగా నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ రాజనీతి శాస్త్ర మూల్యాంకనం బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూల్యాంకన ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అహర్నిశలు శ్రమించిన లెక్చరర్లు, మూల్యాంకన అధికారులు, అధ్యాపకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పరీక్ష ఫలితాల ప్రక్రియలో విలువైన పాత్ర పోషించిన ప్రతి ఒక్కరి సహకారం అమూల్యమని, సమయానికి మూల్యాంకన కార్యక్రమాన్ని పూర్తి చేయడం ఎంతో ప్రశంసనీయం అని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మూల్యాంకన కేంద్రంలోని అధికారులు, విషయ నిపుణులు, అధ్యాపకులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచేలా తమ పాత్ర పోషించగలిగినందుకు సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# డొంకేశ్వర్, ఆలూరులలో నూతన ఎంపిడిఓ కార్యాలయాల ప్రారంభం



**జనం వెలుగు, ఆర్మూర్:–** ఆర్మూర్ నియోజకవర్గంలోని డొంకేశ్వర్, ఆలూర్ తథితర నూతన మండలాలలో బుధవారం నూతన ఎంపిడిఓ కార్యాలయాలను ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడాడు. అతి త్వరలో మండల కార్యాలయాల సముదాయాలను ఒకే దగ్గర నిర్మిస్తామని, నూతన మండలాలలో పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయాలు,ఇతర ప్రభుత్వ కార్యాలయాలను నూతన హంగులతో ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా నిర్మిస్తామని ఆయన అన్నాడు. ప్రభుత్వ కార్యాలయాలు ఎల్లవేళల అందుబాటులో ఉండే విధంగా అన్ని ఒకే దగ్గర ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని ఆయన అన్నాడు.

# రైతులకు వారధిగా సహకార సంఘాలు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..



**జనం వెలుగు, ఆర్మూర్:–** రైతులకు వారధిగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నాడు. నందిపేటు మండలంలోని వన్నెల్ కే గ్రామంలో బుధవారం కుద్వాన్ పూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన 50 0 మెట్రిక్ టన్నుల గోదాంను ప్రారం భించిన అనంతరం రైతులనుద్దేశించి ఆయన ప్రసంగించాడు. రైతులకు అందుబాటులో ఉన్న ఏకైక సంస్థ సహకార సంఘాలు మాత్రమేనని రైతు పండించిన పంటలను సహకార కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపాడు. ఎల్లప్పుడు రైతు నిజాయితీగా ఉంటాడని కానీ పాలకులు నిజాయితీగా ఉండడం లేదని, నందిపేట్ కు సహకార సంఘం ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, కుద్వాన్ పూర్ సహకార సంఘం చైర్మన్ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని కాపాడేందుకే రేవంత్ డైవర్షన్ డ్రామా బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత



**జనం వెలుగు, ఆర్మూర్:–** కేంద్రంలోని నరేంద్ర మోడి బిజెపి ప్రభుత్వాన్ని కాపాడేందుకే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ డ్రామా ఆడు తున్నాడడని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత విమర్శించారు. హైదరాబాద్ లో బుధవారం మీడియా మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిసి బిల్లులను కోల్డ్ స్టోరేజికి పంపేందుకు సిఎం రేవంత్ సర్కార్ పకడ్బందీ స్క్రీన్ ప్లే రచించిందని ఆమె మండి పడ్డారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ లు చేసిన తీర్మాణాలను తెరమరుగు పరచడమే ఈ కాంగ్రెసు ప్రభుత్వ ప్రయత్నమని ఆమె అన్నారు. బిసిల రిజర్వేషన్లను పెంపు కోసం అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకు వెళ్తే తనకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నా కేంద్రంలోని బిజెపి సర్కారు ఇరుకున పడతోందని రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని ఆమె ఆరోపించారు. అఖిల పక్ష నాయకులు బిసిల రిజర్వేషన్ల పెంపుపై కేంద్రాన్ని నిలదీస్తే కేంద్రం ఎదో ఒక నిర్ణయాన్ని కేంద్రం తీసుకోవలసి ఉంటుందని మోడి సర్కారు బిసి రిజర్వేషన్లను పెంపునకు సానుకూల నిర్ణయం తీసుకోదు కాబట్టి బిజెపి పార్టీకి రాజకీయంగా ఇబ్బందులు కలుగకూడదనే అఖిల పక్షాన్ని రేవంత్ రెడ్డి డిల్లీకి తీసుకువెళ్ళే అంశాన్ని పక్కన బెట్టాడని ఆమె తెలిపారు. ఇది బిసిలను నమ్మించి నట్టేట ముంచడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ నడపలేని స్థితిలో ఉన్నాడని, ఎచ్ సి యు కు సంబంధించిన 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మి సిఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వాన్ని నడపాలని చూస్తున్నాడని ఆమె ఆరోపించారు.